విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



అధికారుల తీరు మార్చుకోకుంటే ఇంటికే:కలెక్టర్

పనిచేయని ప్రభుత్వ అధికారుల వెన్నులో వణుకు పుట్టిస్తున్న కలెక్టర్

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: ముక్కు సూటిగా వెళ్ళే అధికారిగా కలెక్టర్ హరినారాయణకు పేరుంది. పేరుకు తగ్గట్టే బాధ్యతలు తీసుకున్న మొదటి వారంలోనే జిల్లాలో సుడిగాలి పర్యటనలు సచివాలయాలు పరిశీలించారు. మండల పరిషత్ కార్యాలయాలను పరిశీలించారు. కేంద్ర పథకాలు అమలుకు, నిర్మాణాల కోసం అవసరమైన భూ సేకరణ వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రివ్యూ మీటింగ్‌లతో తన మార్క్ కలెక్టర్ చూపుతున్న న్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో విధుల్లో అలసత్వం వహించిన మండల అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా జిల్లాలో 12 మంది నోటీసులు జడ్పీ సీఈఓ చిరంజీవి అందించారు. ఇటీవల కలెక్టర్ ఆకస్మిక తనిఖీల్లో పలు మండలాల్లో గ్రామ సచివాలయాల సిబ్బంది ముఖహాజరు వేయడం లేదని గుర్తించారు. అందుకు బాధ్యులుగా దుత్తలూరు, ఆత్మకూరు, చేజర్ల, సంగం, విడవలూరు, బోగోలు, కందుకూరు, ముత్తుకూరు, లింగసముద్రం, సీతారామపురం మర్రి పాడు, సైదాపురం మండలాల ఎంపిడిఓలుకు నోటీసులు జారీ చేయాలని జడ్పీ సీఈఓను ఆదేశించారు.ప్రభుత్వ కార్యాలయాల్లో ఇప్పటివరకు మొద్దు నిద్రలో ఉన్న అధికారులకు జిల్లా కలెక్టర్ చర్యలు ఒక గుణపాఠం. విధుల్లో ఏమాత్రం అలసత్వం వహించిన ఇక ఇంటికే బాధ్యతలు స్వీకరించిన వారంలోపే ఫేస్ యాప్ వాడడం లేదని మండల స్థాయి అధికారులకు నోటీసులు అందేలా చేసిన జిల్లా కలెక్టర్ హరి నారాయణ ఇక ముందు ముందు విధులు పట్ల బాధ్యత చూపని అధికారుల పై ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

మంత్రి కాకాణితో ఆదాల సమావేశం

ఏఎంసీ చైర్మన్‌గా పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి కి ఆమోద ముద్ర వచ్చేలా చూడాలని కోరిన ఆదాల

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు::తన శాఖల పరిధిలో నెల్లూరు రూరల్ కి సంబంధించి పూర్తి సహకారం అందిస్తామని మంత్రి కాకాని ప్రకటించారు. నగరంలోని డైకస్ రోడ్డులో మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డితో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురి నేతల మధ్య సుదీర్ఘంగా పలు అంశాలపై చర్చ జరిగింది. నెల్లూరు మార్కెటింగ్ కమిటీ చైర్మన్‌గా ఇప్పటివరకు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అనుచరుడైన కూకటి హరిబాబు వ్యవహరిస్తున్నారు. ఆదాలను నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇన్చార్జిగా నియమించిన కోకట హరిబాబు మాత్రం కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వైపు అడుగులు వేయడంతో ఎలాగైనా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వర్గాన్ని దెబ్బతీయాలన్న లక్ష్యంతో ఆదాల అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగా నెల్లూరు ఎఎంసి చైర్మన్గా పేర్నేటి కోటేశ్వర్ రెడ్డి పేరును మంత్రి కాకాని దృష్టికి తీసుకువచ్చారు. త్వరగా ఈ పేరుకు ఆమోదముద్ర వేయాలని అందుకు సంబంధించి జీవో తీసుకురావాలని మంత్రిని కోరారు. అలాగే రూరల్‌కు సంబంధించి కొన్ని అపరిష్కృత సమస్యలను కూడా మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే తన లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే నెల్లూరు రూరల్‌కు సంబంధించిన అంశాలతో పాటు జిల్లా రాజకీయ అంశాలపై వారు సుదీర్ఘంగా మంతనాలు సాగించినట్లు సమాచారం.

50వ డివిజన్ గడప గడపకు కార్యక్రమంలో మాజీ మంత్రి అనీల్

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: నెల్లూరు నగరంలోని 50వ డివిజన్ సంతపేట మార్కెట్ సెంటర్, సుదర్శనం వారి వీధి, తదితర ప్రాంతాలలో నగర శాసనసభ్యులు డాక్టర్ పి. అనీల్ కుమార్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శుక్రవారం పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, స్థానిక సమస్యలనుతెలుసుకొని పరిష్కరిస్తున్నామన్నారు. కోవిడ్‌లో రెండేళ్ళు ఇబ్బందులున్నా ఎన్నో పనులు చేసామని, త్వరలో నగర నియోజకవర్గంలో ఏమేమి అభివృద్ధి పనులు చేసామో అందరికీ వివరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుంజి జయలక్ష్మి, ఏపి. ఆగ్రో డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ కొణిదల సుధీర్, వైఎస్ఆర్‌సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘాల సమావేశం

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో:జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము నందు జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘాల సమావేశం నిర్వహించడం జరిగినది.ముందుగా రాపూరు కీర్తి శేషులు చెన్ను బాలకృష్ణా రెడ్డి అకాల మరణం సందర్భంగా వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని 2నిమిషాలు మౌనం పాటించారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం పక్కాగా అమలు చేసిన నేపధ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రెండు జిల్లాలు ఎంపిక కాగా అందులో మన నెల్లూరు జిల్లా ఒకటి కావడం నజరానా క్రింద 10లక్షల రూపాయలు పారి తోషికం పొందడం చాలా గర్వకారణం అని జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ తెలియజేసారు. మొత్తం 7 స్థాయి సంఘాల సమావేశం ఉదయం 10.00 గం ల నుండి సాయంత్రం వరకు కొనసాగాయి. 1,2,4,7 స్థాయి సంఘాల సమావేశంనకు జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షురాలు అనం అరుణమ్మ అధ్యక్షత వహించారు.అలాగే 3వ స్థాయి సంఘానికి జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ ఇందుకూరుపేట జెడ్పీటీసీ సభ్యులు శ్రీహరికోట జయ లక్ష్మమ్మ అధ్యక్షత వహించారు. అలాగే 5వ స్థాయి సంఘానికి ఏయస్పేట జెడ్పీటీసీ సభ్యులు పందిళ్ళ పల్లి రాజేశ్వరమ్మ అధ్యక్షత వహించారు. అలాగే 6వ స్థాయి సంఘానికి జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ రాపూరు జెడ్పీటీసీ సభ్యులు చిగురుపాటి ప్రసన్న అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ బి.చిరంజీవి కన్వీనర్‌గా వ్యవహరించారు. ఈ ఏడు స్థాయి సంఘాల సమావేశం నకు జిల్లాలో గల ప్రభుత్వ విభాగాల అధికారులు హాజరయ్యి వారి వారి విభాగానికి సంబంధించి అనేక అంశాలను వాటి ప్రస్తుత ప్రగతి గూర్చి హాజరైన సభ్యులకు వివరించారు. అంశాల వారీగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు వారి విభాగ సమాచారమును తెలియజేసి సమాదానపరిచారు.

ప్యాకేజీ కోసం మత్స్యకారుల ఆందోళన

విశాలాంధ్ర-ముత్తుకూరు: నేలటూరు పాలెం మత్స్యకారులకు గత కొన్ని ఏళ్లుగా జీవనభృతి కింద ఇచ్చే ప్యాకేజీని ఆరు నెలలుగా ఇవ్వలేదని తక్షణం ఇవ్వాలంటూ ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ ప్రాజెక్ట్ సి వాటర్ వద్ద మత్స్యకారులు ఆందోళన శుక్రవారం చేశారు. నేలటూరు పాలెం గ్రామస్తులకు రెండు ప్రాజెక్టులు యాజమాన్యాలు ఆరు నెలలు ఒక ప్రాజెక్టు, మరో ఆరు నెలలు ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు యాజమాన్యం ప్రతినెల 35 కేజీల బియ్యం, 2,500 ఒక్కొక్క కుటుంబానికి ప్యాకేజీ కింద ఇచ్చేందుకై సుమారు ఐదేళ్ల క్రిందట ఒప్పందం కుదిరి ఆ విధంగా రెండు ప్రాజెక్టులు మత్స్యకారుల జీవనం కోసం ఉపాధికి ప్యాకేజీ ఇస్తున్నాయి. థర్మల్ విద్యుత్తు ప్రాజెక్టుల నుండి వెలువడే కాలుష్యం వల్ల సముద్రంలో మత్స్య సంపద తగ్గిందని అందువల్ల తమకు గ్రామాన్ని తరలించేవరకు జీవన మృతి కింద ఈ ప్యాకేజీని ఇవ్వాలని అప్పట్లో గ్రామస్తులు ప్రాజెక్టుల మధ్య ఒప్పందం కుదిరింది. అందులో భాగంగానే గత ఏదాది డిసెంబర్ నుండి మే ఆఖరి వరకు ఆరు నెలలపాటు ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు ప్రతినెల బియ్యం మాత్రమే పంపిణీ చేస్తుందని, ప్యాకేజీ మొత్తాన్ని ఆరు నెలలుగా ఇవ్వకుండా నిలిపివేసిందని, అందువల్లే తాము జెన్కో పంప్ సెట్ వద్ద ఆందోళనకు దిగామని సర్పంచ్ కనకయ్య, గ్రామ పెద్దలు తెలిపారు. అయితే తక్షణం ఆందోళన వద్దకు అధికారులు చేరుకొని ప్యాకేజీ మొత్తాన్ని త్వరలో చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళనలను విరమించారు.

ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: వలేటివారి పాలెం మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షుల నారా చంద్రబాబు నాయుడు 73వ జన్మదిన వేడుకలను మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులంతా కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, వలేటివారిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు కాకుమాని ఆంజనేయులు, మండల తెలుగు యువత అధ్యక్షుడు బద్దిపూడి శిఖామణి, నియోజకవర్గ రైతు ఉపాధ్యక్షుడుఓలేటి నరసింహం, నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కామినేని అశోక్, సమీర్ పాలెం సర్పంచి నవులూరి రాజా రమేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పరిటాల భాస్కరరావు,న్యాయవాది ప్రగడ శ్రీనివాసరావు, సుబ్బారెడ్డి, శనిగరం మాల్యాద్రి, కూడల భాస్కర్ రావు,గొర్రెపాటి మాధవరావు, లక్ష్మీ నరసింహ, శ్రీనివాసరావు, మాల్యాద్రి, పిల్లి రామచంద్రారెడ్డిపాల్గొన్నారు.

హరి నారాయణ అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: వరికుంటపాడు మండలం తూర్పు చెన్నంపల్లి ఆశా వర్కర్ ఎన్ ఓబులమ్మ అనే మహిళపై 14వ తేదీ రాత్రి ఒంటిగంట ఒక గంట సమయంలో కారు డ్రైవరు హరి నారాయణ అగత్యానికి పాల్పడ్డాడు. ఈమె మంగాపురంలో ఒక మహిళకి పురిటి నొప్పులు రావడంతో ఆశా వర్కర్ ఆమెను ఆత్మకుర్ హాస్పిటల్ ప్రైవేటు వాహనంలో తరలించింది తిరుగు ప్రయాణంలో కారు డ్రైవరు ఆమెపై అసభ్యంగా చేయడం జరిగింది. హరి నారాయణ అరెస్టు చేసి కఠినంగా శిక్షించి ఆశా వర్కర్ ఓబులమ్మకు రక్షణ కల్పించాలన్నారు. కే అజయ్ కుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి టీవీ ప్రసాద్ సిఐటియు జిల్లా అధ్యక్షుడు జి నాగేశ్వరావు సిఐటియు నగర కార్యదర్శి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లు, స్థలాలు కొనేవారికి క్రెడాయ్ ఎగ్జిబిషన్‌తో మేలు:ఎంపి ఆదాల

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: ఇళ్లు, స్థలాలు కొనేవారికి క్రెడాయ్ ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ ఎంతో మేలు చేస్తుందని నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. నెల్లూరులో ఎస్బిఐ ఆధ్వర్యంలో క్రెడాయ్ నెల్లూరు శాఖ ఏర్పాటు చేసిన మూడు రోజుల ఎగ్జిబిషన్ ను ప్రారంభించి మాట్లాడారు. ఇది చాలా మంచి కార్యక్రమం అని, గతంలో హైదరాబాదు, విజయవాడ, వైజాగ్ వంటి నగరాల్లో మాత్రమే ఇట్లాంటి కార్యక్రమాలు జరిగేవని తెలిపారు. దీనివల్ల ఇంటి స్థలాలు,ఇళ్లు కొనుగోలు చేసే వారికి అన్ని సంస్థలను ఒకచోట చూడటం మంచి అవకాశం అని, తద్వారా ఎంపిక సులభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నెల్లూరు శాఖ వారికి తన అభినందనలు తెలిపారు. లేఅవుట్లు వేసేవారు నిబంధనలను పాటించి, నుడా ఆమోదాన్ని పొందాలని కోరారు. అలాగే భవన నిర్మాణదారులు సాంకేతికతను మేళవించి, భవిష్యత్తుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మంచి సదుపాయాలు ఉన్న ఇళ్లను నిర్మించాలని కోరారు. నాణ్యత ప్రమాణాలు పాటించడం వల్ల అందరికీ మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ రంగారెడ్డి, జడ్పిటిసి మల్లు సుధాకర్ రెడ్డి కార్పొరేటర్ నూనె మల్లికార్జున యాదవ్ స్వర్ణ వెంకయ్య, కోటేశ్వర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, పాశం శ్రీనివాసులు రియల్ ఎస్టేట్ యజమానులు, భవన నిర్మాణదారులు, అధికారులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ స్కాలర్ షిప్పులు వెంటనే ఇవ్వాలి

విశాలాంధ్ర-కలువాయి : మండల ఎంఆర్ఓ కార్యాలయం నందు ఎస్సీ, ఎస్టీ,ఓ.బిసి, మైనారిటీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. భారతదేశంలో ఎస్సీ, ఎస్టీ, ఓ బిసి, మైనారిటీ దాదాపు 85శాతం దేశ జనాభాలో 120 కోట్లు జనాభా కలిగియున్నారు. కానీ 145 కోట్లలో దాదాపు 120 కోట్లు జనాభా విద్యా, ఆర్థిక, సంఘిక అసమానతలతో కష్టాలు పడడం గమనార్హం.ఇందుకే భారత రాజ్యాంగంలో ఎస్సీ, ఎస్టీ, ఓ బిసి, మైనారిటీ లకు రిజర్వేషన్ ఇవ్వడం ద్వారా ఉద్యోగాలు, రాజకీయాల్లో కొంత ముందంజ వేయడం చూస్తున్నారు.స్కాలర్ షిప్పులు ప్రతి విద్యార్థికి 6వ తరగతి నుండి ఇంటిలో ప్రతి ఒక్కరికి పి.జి. యమ్.టి.బి.యస్.యమ్.బి.ఏ. కోర్సులలో ఫుల్ మెస్ చార్జీలు, పాకెట్ మనీ, పూర్తి ఫీజులు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇచ్చేది. తద్వారా చదువులు పూర్తి చేయడం జరిగేది.ఇప్పుడు అలా కాకుండా ఇంటికి ఒకరికి అందులో అమ్మబడి, విద్యాదివేన అని బలహీన వర్గాల చదువులను బలహీనం చేసింది రాష్ట్ర ప్రభుత్వం.యస్.సి, ఎస్.టి, ఓ.బిసి, మైనారిటి ఫైనాన్స్ కార్పోరేషన్ ఆర్థికంగా బలహీనంగా వున్న నిరోద్యోగ యస్.సి. యస్.టి, ఓ బిసి, మైనారిటీలకు కాంగ్రెస్‌ప్రభుత్వం కార్పోరేషన్ల ద్వారా తక్కువ వడ్డీకి, ఉచిత వడ్డీకి, రుణాలు కాంగ్రెస్, ఇందిరాగాంధి ప్రధానమంత్రిగా ప్రారంభించడం కాస్తో కూస్తో పై వర్గాలు అభివృధి చెందడం చూశాం.ఇప్పుడు వైసిపి ప్రభుత్వం రుణాలు ఎస్సీ, ఎస్టీ ఓ బిసి, మైనారిటీలకు ఆపడంఎస్సీ, ఎస్టీ,ఓ బిసి, మైనారిటీలకు పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వడం కాంగ్రెస్పార్టీ సాధించిన ప్రగతి. యస్.సి. యస్.టి. స్లన్ నిధులు ఇవ్వడం జరిగింది. ఈరోజు యస్.సి, యస్.టి. లకు రావలసిన వేల కోట్ల రూపాయలు ప్రక్కదారిన మళ్లించడం గర్హనీయం. కాంగ్రెస్పార్టీ తిరుపతి జిల్లా కాంగ్రెస్ మరియు తిరుపతి పట్టణ కాంగ్రెస్, వెంకటగిరి సర్వేపల్లి, గూడూరు, సూళ్ళూరుపేట, పెళ్ళకూరు, నాయుడుపేట, ఓజిలి, కలువాయి మండల ప్రజలు ఖండిస్తున్నారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డబ్బుగుంట శివకుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు కలెక్టర్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు కలెక్టర్ హరి నారాయణన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రంజాన్ పర్వదినాన్ని ముస్లిం కుటుంబాలన్నీ ఆనందంగా జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కాకాణి

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: రాష్ట్ర ప్రజలందరి పై అల్లా ఆశీస్సులు మెండుగా ఉండాలని, కఠోర ఉపవాస దీక్ష ముగించుకున్న ముస్లిం కుటుంబాలన్నీ సుఖ సంతోషాలతో రంజాన్ పర్వదినాన్ని జరుపుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆకాంక్షించారు. రంజాన్ ను పురస్కరించుకుని మంత్రి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, పుష్కలంగా పంటలు పండి అన్నదాతలు ఆనందంగా జీవించాలని, రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండేలా ఆ అల్లా ఆశీస్సులు అందరిపై మెండుగా ఉండాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు.

ఏ ఎస్ పేటకు చేరుకున్న దర్గా పీఠాధిపతి

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: హైదరాబాదు నుంచి ఏఎస్ పేటకు వచ్చిన దర్గా పీఠాధిపతి ఎస్ జి ఎస్ హఫీజ్ పాషా, ఉపపీఠాధిపతి జునేద్ పాషా లకు ఏ ఎస్ పేట ప్రజలు గురువారం రాత్రి ఘన స్వాగతం పలికారు. దర్గాలో జరగాల్సిన ప్రత్యేక పూజలు తదితర కార్యక్రమాలు పీఠాధిపతి ఆధ్వర్యంలోనే జరగాలని ఆర్డర్లను కోర్టు కొట్టి వేసింది. పీఠాధిపతి కి అనుకూలంగా తీర్పు వెలువరించింది. దాంతో పీఠాధిపతి ఏఎస్పేట దర్గాకు చేరుకున్నారు. స్థానిక నగర ఖాన్ సెంటర్ నుంచి శాలువాలు పూలమాలలతో భక్తులు ప్రజలు సత్కరించారు. బాణ సంచా పేలుళ్ల డప్పు వాయిద్యాలతో దర్గాకు తీసుకువెళ్లారు. మొదట ఎస్టేట్ కార్యాలయంలోవోక్ఫ్ అధికారి తో మాట్లాడారు. అనంతరం అధికారితో కలిసి దర్గాకు వెళ్లారు. అక్కడ శ్రీ హజరత్ వారికి అమ్మాజీకి గలేఫులు పూల దుప్పట్లు కప్పారు. అనంతరం ప్రత్యేక సలాములు పాడారు. వేలాదిమంది ప్రజలు భక్తులు హఫీజ్ పాషా కు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

విధి రాసిన రెండు హృదయాల కథ 'రాధకు నీవేరా ప్రాణం'

- ఈ నెల 24న ప్రారంభం- మీ జీ తెలుగులో..



విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో : తెలుగు ప్రేక్షకులకు వినోదం పంచడంలో తిరుగులేని ఛానల్ జీ తెలుగు. వినోదంతోపాటు ఊహించని మలుపులు, ఆసక్తికర కథనాలతో సాగే సీరియల్స్తో ఆకట్టుకుంటున్న జీ తెలుగు మరో సరికొత్త సీరియల్తో మీ ముందుకు రాబోతోంది. ప్రేక్షకులకు అసలైన వినోదాన్ని అందించడంలో ముందుండే జీ తెలుగు సరికొత్త కథనాలు, ఆలోచింపజేసే ఇతివృత్తాలతో ఆసక్తికర మలుపులతో సాగే సీరియల్ని అందిస్తూ అలరిస్తోంది. ఈ వినోదాన్ని రెట్టింపు చేసేందుకు మరో కథతో మీ ముందుకు రానుంది. రెండు విభిన్న హృదయాల మధ్య సాగే సరికొత్త ప్రేమకథాంశంతో రూపొందుతున్న 'రాధకు నీవేరా ప్రాణం' సీరియల్ ఈ నెల 24 న ప్రారంభం, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7:30 గంటలకు.. మీ జీ తెలుగులో జీ తెలుగులో ప్రారంభం కానున్న 'రాధకు నీవేరా ప్రాణం' తెలుగు ప్రేక్షకులకు ఓ సరికొత్త అనుభూతిని పంచబోతోంది. ఈ సీరియల్లో నిరుపమ్ పరిటాల, గోమతి ప్రియ జంటగా నటిస్తుండగా, చైత్రా రాయ్ కీలకపాత్రలో కనిపించనున్నారు. ఇక ఈ సీరియల్లో పోలీసు అధికారి పాత్రలో టెలివిజన్ సూపర్స్టార్ నిరుపమ్ పరిటాల మరోసారి జీ తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు వచ్చేస్తున్నారు. రాధికగా గోమతి ప్రియ నటిస్తుండగా, కార్తిక్ కృష్ణ గా మీ ముందుకు రానున్నారు నిరుపమ్. "రాధకు నీవేరా ప్రాణం' సీరియల్లో భాగమైనందుకు చాలా ఆనందంగా ఉంది. కథ, కథనం, ఎమోషన్స్, వినోదం.. ఇలా అన్ని అంశాలను కలబోసిన కథ ఇది. ఈ సీరియల్లో ప్రేక్షకులకు కావలసిన అన్నిరకాల అంశాలు పుష్కలంగా ఉంటాయి.

మోడీ ప్రభుత్వం ప్రజల ఐక్యతను దెబ్బతీస్తుంది

విశాలాంధ్ర - కావలి: మతాల పేరుతో ప్రజల ఐక్యతను దెబ్బతీస్తూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పరిపాలన చేస్తున్నదని సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై వామపక్షాలు పార్టీలు ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని శాంతినగర్ లో ప్రచార బేరి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పెంచలయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా పరిపాలిస్తున్నదని, కలిసిమెలిసి ఉండవలసిన ప్రజల మధ్య మత విద్వేషపు చిచ్చు రాజేస్తున్నదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా ఉద్యమాల మీద నిర్బంధకాండ ప్రయోగిస్తున్నాయని అన్నారు. మతం పేరుతో ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ పట్టణ కార్యదర్శి వై.కె. మోహన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై వామపక్ష పార్టీలు చేస్తున్న పోరాటాలలో ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు, రైతులు భాగస్వాములు కావాలని, ఈ ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఎం నాయకులు పి. సత్యనారాయణ, వి. బాబురావు, వై.సత్య, డివైఎఫ్ఐ నాయకులు సాయి, అజయ్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

కోన బ్రహ్మోత్సవాలపై ఆర్‌డిఓ సమావేశం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రం అయిన పెంచలకోన క్షేత్రం లోవెలిసి యున్న పెనుశిల లక్ష్మీ నరసింహ బ్రహ్మోత్సవాలు మే 1 తేది నుండి 7 వతేదివరకు జరుగుతున్న సందర్భంగా శుక్ర వారం నెల్లూరు రెవెన్యు డివిజ న్ కార్యాలయం రివేన్యూ డివి జన్ అధికారి ఏ.మౌలాలి, వైఎస్ఆర్ సిపి వేంకటగిరి నియేజక వర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకూర్ రెడి, అన్ని శాఖల ఆదికారులతో,బ్యాంక్ మేనేజర్‌లతో,పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన చెర్మన్‌తో, అసిస్టేంట్ కమీషనర్ మరియు కార్యనిర్వహణ అధికారితో జాయింట్ కలెక్టర్ 2 వ కోఆర్డినేషన్ కమిటి సమావేశం నిర్వ హించి బ్రహోత్సవముల సందర్భంగా సమీక్షా సమావేశం నిర్వహిం చారు.తదుపరి బ్రహ్మో త్సవాల కరపత్రాలను అవిష్క రించారు.

రేపు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ రాక

విశాలాంధ్ర -కొడవలూరు: మండలంలోని యల్లయ్యపాలెం గ్రామంలో ఏప్రిల్ 23వతేది ఆదివారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభ జరుగుతుందని ఆపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యన్ రమణయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభకు మాజీ ఎమ్మెల్యే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఆయన తెలిపారు. యల్లయ్య పాలెంలోని కడివేటి వెంకయ్య ప్రాంగణం నుంచి శ్రమజీవుల ప్రదర్శన జరుగుతుందని ఆయన అన్నారు

స్కాలర్ షిప్ లు వెంటనే ఇవ్వాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు: వైసీపీ ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా విద్యార్థులకు చెల్లించాల్సిన స్కాలషిప్‌లను వెంటనే చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ కార్యదర్శి పూల చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ప్రదర్శన నిర్వహించిన అనంతరం ఆయన మాట్లా డుతూ గత ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల కార్పొరేషన్ ద్వారా ఇంటిలో ఎంతమంది విద్యార్థులు చదువుకుంటే అందరికీ స్కాలర్షిప్లు ఇచ్చేయమన్నారు. అయితే వైసీపీ ప్రభుత్వం ఇంటిలో ఎందరు ఉన్న కేవలం ఒక్కరు చదువుకున్న వారికి మాత్రమే అమ్మ ఒడి పేరుతో ఇచ్చి సరిపెట్టుకుంటున్నారన్నారు. అంటే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కుటుంబాలలో ఒక్క విద్యార్థి చదువుకుంటే సరిపోతుందా, మిగిలినవారు అభివృద్ధి చెందాల్సిన అవసరం లేదా, అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విడనాడి, తమ పార్టీ నాయకులు అభివృద్ధి కోరుకుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దుంపల నాగరాజు, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

వైసీపీతోనే సుపరిపాలన: జడ్పిటీసీ

విశాలాంధ్ర- వలేట వారిపాలెం: ప్రజలకు జగనన్న సారథ్యంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి ఫలాలను ప్రతి ఒక్కరికీ వివరించేందుకు తలపెట్టిన కార్యక్రమమే మా నమ్మకం నువ్వే జగన్ - జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం అని జెడ్పిటీసీ ఇంటూరి భారతి తెలిపారు. శనివారం కందుకూరు నియోజకవర్గంలోని వలేటివారిపాలెం మండలంలోని ఐదేవారిపాలెం గ్రామ సచివాలయం కోడ్ నెంబర్.10890082పరిధిలో నేడు జడ్పిటీసీ ఇంటూరి భారతి,వైసీపీ నాయకులు ఇంటూరి హరిబాబు, నల్లమోతు చంద్రమౌళి ఇంటూరి నరసింహం,బత్తిన సుధాకర్,బత్తిన లక్ష్మీనారాయణ ,కొల్లూరి లక్ష్మీనరసింహం,ముప్వా మాల్యాద్రి, ముప్వ శ్రీనివాసులు, కోల్ల సుబ్బయ్య, కొల్ల పిచ్చయ్యా పోకూరి సింగయ్య, పోకూరి సుబ్బయ్య,ఇంటూరి వెంకటేశ్వర్లు, ,కొల్లూరి నరసింహం, పోకూరి నరసింహంసచివాలయకన్వీనర్లు, గ్రామ నాయకులు, గృహసారథులు గడపగడపకు తిరిగి జగనన్నే మా భవిష్యత్తు-నువ్వే మా నమ్మకం జగన్ అనే కార్యక్రమాల గురించి గత ప్రభుత్వం పరిపాలన గురించి జగనన్న ప్రభుత్వం పథకాల తేడా గురించి వివరించి ప్రతి ఇంటికి తిరిగి జగనన్న ప్రవేశపెట్టిన పథకాల ద్వారా ఏ విధంగా లబ్ధి పొందుతున్నారు అని వారికి వివరిస్తూ గృహ యజమానుల నుండి అంగీకారంతో గృహాలకు జగనన్నే మా నమ్మకం స్టిక్కర్లను ఇంటికి అంటిస్తూ, కరపత్రాలు ఇచ్చి మళ్ళీ జగనన్ననే ముఖ్యమంత్రిని చేయాలని కోరారు ఈ కార్యక్రమములో గ్రామ వైసీపీ నాయకులు, గృహసారథులు వలంటీర్లు పాల్గొన్నారులి

గడప గడపకులో కార్యక్రమంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని 35వ వార్డు వైకుంఠ పురంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక ప్రజలు, నేతలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పూల వర్షం కురిపించారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రతి గడపకు వెళ్తూ ఈ 3 సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ఎమ్మెల్యే వివరించారు. సంక్షేమ పథకాల లబ్ది గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసులు, కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కేతిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి, స్థానిక వైసిపి నేతలు పాల్గొన్నారు.

మొక్కుబడిగా అగ్నిమాపక వారోత్సవాలు

విశాలాంధ్ర - కావలి: ఏప్రిల్ 14 నుండి 20 వరకు కావలి అగ్నిమాపక శాఖ నిర్వహించిన అగ్నిమాపక వారోత్సవాలు మొక్కుబడిగా సాగాయని పట్టణ ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రజలకు వివరించాలన్న ఉత్సాహం, అవగాహన కల్పించాలన్న ఆలోచన లేని విధంగా వారోత్సవాలు నిర్వహించారని, మునుపెన్నడూ లేని విధంగా ఈ సారి వారోత్సవాలు నిర్వహించారని ప్రజలు అంటున్నారు. గతంలో ఎన్నో ప్రదేశాల్లో, అపార్ట్మెంట్స్, షాపింగ్ మాల్స్, బస్టాండ్స్ లో నిర్వహించేవారని, ఈ సారి ఫోటోలకు మాత్రమే ఫోజులు ఇచ్చి మమ అనిపించారని వాపోతున్నారు. ప్రమాదం జరిగే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, జరగకుండా చూడవలసిన పద్దతులపై కనీసం ప్రజలకు అవగాహన కల్పించలేకపోయరని వారు వాపోతున్నారు. ఇకనైనా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు అగ్ని మాపక శాఖ అధికారులు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

కవికందిపాటి గోపాలరావు సంస్మరణ సభ



విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: నెల్లూరు జిల్లా గౌరవరం గ్రామంలో జన్మించిన కందిపాటి గోపాలరావు అగ్రికల్చర్ బియస్సీ చదివి సిండికేట్ బ్యాంకులో మేనేజర్‌గా పనిచేసి దళిత కవిగా రూపాంతరం చెంది యిటీవల మరణించినందున నెల్లూరు సాహితీమిత్రుల ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర విద్యాలయంలో సంస్మరణ సభ పెట్టి నివాళి అర్పించారు. సభకు అధ్యక్షత వహించిన అంతర్జాతీయ కవి డాక్టర్ పెరుగు రామకృష్ణ ప్రసంగిస్తూ కవి గోపాలరావు తెలుగు కవిగా స్థిరపడినా సొంత జిల్లాలో కావలసినంతగా పరిచయం కాకపోవడం దురదృష్టమని, భారత జాతివివక్ష విముక్తికి అంబేద్కర్ ఆలోచనా విధానమే శరణ్యమని ఆయన తన రచనల ద్వారా తెలియచెప్పే ప్రయత్నం చేశారన్నారు. తొలిసంజె కవితా సంపుటి నీల్ సలామ్ అనే పద్యకవిత్వం వెలువరించారన్నారు. పిల్లలు కృషిచేసి వారి అముద్రిత రచనలు తొలి వర్ధంతినాటికి తెచ్చే ప్రయత్నం చేయాలని సూచించారు. సభా వ్యాఖ్యానం చేసిన గుండాల నరేంద్రబాబు గోపాలరావుతో పరిచయం గుర్తుచేసుకున్నారు. డాక్టర్ గంగిశెట్టి శివకుమార్, పెన్నా రచయితల సంఘం అవ్వారుశ్రీధర్ బాబు, రాచపాళెం రఘు , బొగ్గవరపు రాధాకృష్ణ వారి కుటుంబ సభ్యులు ప్రసంగించి శ్రద్ధాంజలి ఘటించారు.

సచివాలయ సెక్రటరీలు క్రమశిక్షణగా మెలగాలి: కమిషనర్

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో:నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని వార్డు సచివాలయ కార్యదర్శులు విధుల నిర్వహణల్లో క్రమశిక్షణ పాటించాలని కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. స్థానిక 28/1 జెడ్పీ కాలనీ, 28/2 న్యూ మిలటరీ కాలనీ 1, 28/3 న్యూ మిలటరీ కాలనీ 2 వార్డు సచివాలయాలను కమిషనర్‌శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని నోటీసు బోర్డు, హాజరు రిజిస్టర్, వివిధ రికార్డులను పరిశీలించారు. ఆస్థి పన్ను, యూజర్ చార్జీల వసూళ్ళను సచివాలయ కార్యదర్శులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నిబద్ధత పాటించాలని, తమకు నిర్దేశించిన పన్నుల వసూళ్ల లక్ష్యాలను గడువులోపు అందుకోవాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంభందించిన ఆస్థి పన్ను ముందస్తు చెల్లింపులపై 5 శాతం రాయితీ అంశాన్ని పన్ను చెల్లింపుదారులకు అవగాహన పెంచాలని సూచించారు. సచివాలయ కార్యదర్శులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కమిషనర్ సూచించారు. సచివాలయం పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, వేసవికాలపు నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని సచివాలయ కార్యదర్శులు తప్పనిసరిగా ప్రభుత్వం సూచించిన డ్రెస్ కోడ్ యూనిఫామ్ ధరించాలని కమిషనర్ ఆదేశించారు.

మోడీని ఇంటికి సాగనంపుదాం

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: దేశ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టి వేస్తున్న ప్రధాని మోడీని ఇంటికి సాగనంపే సమయం ఆసన్నమైందని సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు అన్నారు. నెల్లూరులోని 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్లో గురువారం ప్రచార బేరి కార్యక్రమం నిర్వహించారు. డివిజన్లో సిపిఎం నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ, సిఐటియు నాయకులు పి.సూర్యనారాయణ, టి.నారాయణ, శివకుమారి, ఆవుల పెంచలయ్య, పసుపు లేటి మల్లికార్జున, బట్టేపాటి.వెంకటేశ్వర్లు, కర్తం బాబు, సుబ్బారావు, ఐ.శేషయ్య, కత్తి చిన్న, పి.సురేష్, ప్రజా సంఘాల నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: ప్రతి ఒక్కరిపై అల్లా ఆశీస్సులు మెండుగా ఉండాలని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆకాంక్షించారు. గురువారం సాయంత్రం నగరంలోని అనిల్ గార్డెన్స్‌లో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హరి నారాయణన్‌తో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిపై అల్లా ఆశీస్సులు మెండుగా ఉండాలని, ముస్లింల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. మైనార్టీ వర్గాలకు ఉప ముఖ్యమంత్రి పదవి కేటాయించడంతో పాటు వారికి ముఖ్యమంత్రి ఎంతో తోడ్పాటునందిస్తున్నారన్నారు. కఠోరమైన ఉపవాస దీక్ష చేసే ముస్లిం కుటుంబాల గౌరవార్థం ప్రభుత్వం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కనకదుర్గాభవాని,ఆర్డీఓమలోల, తాసిల్దార్ నిర్మలానంద బాబా,ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు పోరాటాలు అవసరం

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: మైనారిటీలు తమ కనీస హక్కులను మర్చిపోతున్నారని హక్కుల గురించి పోరాడుతున్న ఆవాజ్ ముందు ఉండడం శుభపరిణామని ప్రొఫెసర్ షేక్ ఖాజా రసూల్ అన్నారు. శుక్రవారం ప్రజాశక్తి బుక్ హౌస్ నందు ఆవాజ్ రంజాన్ ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీలు చదువుకి ఆమడ దూరంలో ఉన్నారని ఉద్యోగాలు కూడా నామమాత్రంగా ఉన్నాయని చదువుల్లో ముందు ఉంటూ మంచి స్థాయిలో రాణిస్తే మైనారిటీలు అందరూ ఆర్థికంగా బలోపేతం అవుతారని అన్నారు అలాగే ప్రభుత్వాలు మైనారిటీలకు ఉన్న కనీస హక్కుల్ని హరించి వేస్తున్న సందర్భంలో ఆవాజ్ ముందుండి హక్కుల కోసం పోరాటం చేయడం శుభ పరిణామం అన్నారు. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ మైనార్టీల స్థితిగతులను సమస్యలను రంజాన్ ప్రత్యేక సంచికలో తీసుకువచ్చామని ఈ రంజాన్ ప్రత్యేక సంచిక కొరకు వ్యాసాలు మరియు ప్రకటనలు ఇచ్చి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలుపుతూ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆవాస్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ రఫీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీలపై దుర్మార్గపు చర్యల్ని చేపడుతుఉందని లౌకికత్వంతో ప్రతి ఒక్కరు తిట్టు కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, షేక్ చాన్ బాషా నగర అధ్యక్ష కార్యదర్శులు షేక్ ఫయాజ్, షేక్ రియాజ్ కోవూరు మండల అధ్యక్ష కార్యదర్శులు షేక్ చాన్ బాషా, సయ్యద్ సర్దార్ అహ్మద్ మర్రిపాడు మండల కార్యదర్శి సయ్యద్ గౌస్, ప్రజాశక్తి బుక్ హౌస్ ఇంచార్జ్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ 78 వ వార్షికోత్సవం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ 78 వ వార్షికోత్సన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ యూనియన్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్, నెల్లూరు రీజియన్ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నెల్లూరు ప్రధాన శాఖ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి యూనియన్ బ్యాంక్ నెల్లూరు రీజియన్ హెడ్,కె.జోగారావు ముఖ్య అతిధిగా విచ్చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ కార్యదర్శి మహబూబ్ బాషా రాష్ట్ర కోశాధికారి సుమన్, రాష్ట్ర సహాయక కోశాధికారి వెంకటేశ్వర్లు, మృదుల, ప్రసాద్, పరమేశ్వర, శ్రీకాంత్ రెడ్డి, ఆఫీసర్,పదవీవిరమణ నాయకులు,ఇతర యూనియన్ల నాయకులు, సభ్యులు హాజరయ్యారు. అనంతరంఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ 78వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లూరు జిల్లా బ్యాంక్ ఉద్యోగుల సమన్వయ సంఘం ఆధ్వర్యంలో గొల్లపాలెం గ్రామం,అల్లూరు మండలం లో ఉన్న చిన్నపిల్లల ఆశ్రమంలో పిల్లలకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు ఉదయ కుమార్ ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ . సుమన్,ఇతర నాయకులు మహబూబ్ బాషా, పరమేశ్వర,మృదుల,శ్రీకాంత్రెడ్డి,కిరణ్, అరిప్రసాద్, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, మల్లి కార్జున పాల్గొన్నారు.

విద్యార్థిని ఆత్మహత్యపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలి

జిల్లా జాయింట్ కలెక్టర్‌కి బీసీ విద్యార్థి విభాగం వినతి

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ప్రియ ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరిపించి ఆత్మహత్యకు ప్రేరేపించటానికి గల కారణాలపై విచారణ జరిపించి వాస్తవాలు తెలియచే యాలని బీసీ విద్యార్థి విభాగం విభాగం ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ కుర్మానాధ్‌కి శుక్రవారం వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బిసిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మురళీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో గతంలో కూడా యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా ఒక విద్యార్థి పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే సూళ్లూరుపేటలో ఉన్న కళాశాలలో విద్యార్థిని వసతి గృహంలో సూసైడ్ చేసుకోవడం జరిగింది ఇప్పుడు మరల అదే కళాశాల జరగటం యొక్క సంఘటన జరగటం చాలా దురదృష్టకమన్నారు. ఈకార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ సుధీర్ యాదవ్ , నాయకులు మహేష్, సాయి,అశోక్ ,ప్రవీణ్ తదితరాలు పాల్గొన్నారు.

చెత్త సేకరణ వాహనాలకే వ్యర్థాలు అందించండి:కమిషనర్

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్ : క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా నెల్లూరు నగర పాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ చెత్త సేకరణకు ప్రజలంతా సహకరించి, సేకరణ వాహనాలకు గృహ వ్యర్థాలను అందించాలని కమిషనర్ వికాస్ మర్మత్ కోరారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని శోధన్ నగర్ మస్టర్ పాయింట్ ను కమిషనర్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని శానిటేషన్ సిబ్బంది హాజరును పరిశీలించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా మద్రాస్ బస్టాండ్ కూరగాయల మార్కెట్టు, రామలింగాపురం ప్రధాన మార్గం, మాగుంట లే అవుట్ లెక్చరర్స్ కాలనీ, ముత్యాల పాలెం తదితర ప్రాంతాల్లో జరుగుతున్న చెత్త సేకరణ పనులను కమిషనర్ పర్యవేక్షించారు. అనంతరం స్థానిక ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకును కమిషనర్ పరిశీలించి, నీటి స్వచ్ఛత, సరఫరా తదితర వివరాలను అధికారులను విచారించారు. వేసవి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని నిరంతరం తాగునీటి సరఫరా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, శానిటేషన్ విభాగం అధికారులు, సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాల

జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: గ్రామ స్థాయిలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద చేపడుతున్న అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, అధికారులను ఆదేశించారు.శుక్రవారం జడ్పీ సమావేశ మందిరంలో చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన ప్రణాళిక, ఆర్థిక విషయములు, పనుల విషయములు, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ, స్త్రీ సంక్షేమ, సాంఘిక సంక్షేమ విషయాలు తదితర విషయాలపై స్థాయీ సంఘ సమావేశాలు జరిగాయి. ఈ స్థాయీ సంఘాల సమావేశాల్లో ఆయా శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను వివరించడంతో పాటు ఆయా కార్యక్రమాల ద్వారా చేపడుతున్న పనుల పురోగతిని సంబందిత శాఖల అధికారులు, జడ్పీ చైర్ పర్సన్ గారికి, ఆయా స్థాయీ సంఘాల్లో సభ్యులుగా వున్న జడ్పిటిసి సభ్యులకు తెలియచేయడం జరిగింది.క్షేత్ర స్థాయిలో వున్న పలు సమస్యలను ఈ సంధర్భంగా స్థాయి సంఘాల సభ్యులు జడ్పి చైర్ పర్సన్ దృష్టికి తీసుకురావడం జరిగింది. జడ్పి చైర్ పర్సన్ స్పందిస్తూ సభ్యులు సమావేశంలో తెలిపిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులు త్వరితగతిన పరిష్కరించేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను సంబందింత జడ్.పి.టి.సి.లకు, ఇతర ప్రజా ప్రతినిధులకు కచ్చితంగా తెలియచేయాలని ఆమె, అధికారులను ఆదేశించారు.తొలుత ప్రణాళికా ఆర్థిక విషయాలపై జరిగిన స్థాయీ సంఘ సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్యం పై చేపడుతున్న జల్ జీవన్ మిషన్, ఇతర అభివృద్ధి పనులను ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ రంగవర ప్రసాద్ వివరించారు. ప్రతి ఇంటికి కొళాయి ఇచ్చేందుకు గ్రామీణ ప్రాంతాల్లో పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. గ్రామాల్లో మంజూరైన వాటర్ ట్యాంకులు, పైపులైన్ల నిర్మాణం పనులను టెండర్ల విధానంలో పూర్తిచేయాలని సభ్యులు అధికారులను కోరారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా జరుగుచున్న అభివృద్ధి పనులను ఆ శాఖ ఎస్ఈ అశోక్ కుమార్ వివరిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఆయా గ్రామాల్లోనే సేవలు అందించేలా రాష్ట్ర

ప్రభుత్వం గ్రామ సచివాలయాలను, విలేజి హెల్త్ క్లినిక్ లను, రైతు భరోసా కేంద్రాలను, వైఎస్ఆర్ డిజిటల్ లైబ్రరీ లను, బల్క్ మిల్క్ కలెక్షన్ యూనిట్లను మంజూరు చేసి నూతన భవన నిర్మాణాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 250.76 కోట్ల రూపాయలతో 659 గ్రామ సచివాలయ భవనాలు మంజూరు కాగా, ఇప్పటివరకు 301 భవనాలు పూర్తి కాగా, 328 పనులు పురోగతిలో వున్నాయని, ఇందుకు గాను 114.51 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని వివరించారు. జిల్లాలో పరిశ్రమల పురోగతిని, మంజూరు చేస్తున్న కొత్త యూనిట్ల వివరాలను జిల్లా పరిశ్రమల కేంద్రం డిడి షఫీ అహ్మద్ వివరించారు. ఉద్యాన శాఖ, మైక్రో ఇరిగేషన్ శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాల పురోగతి, రైతులు అందిస్తున్న సేవలను ఆ శాఖ అధికారులు శ్రీనివాసులు, సుబ్బారెడ్డి వివరించారు. అనంతరం వ్యవసాయ, అనుబంధ శాఖలు, డ్వామా, విద్య, సాంఘిక సంక్షేమ, బీసీ కార్పొరేషన్ ద్వారా చేపడుతున్న పనులు, వాటి పురోగతిపై సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా జడ్పి చైర్ పర్సన్, సంబందిత కమిటీల జడ్‌పిటిసి సభ్యులకు వివరించారు. ఈ స్థాయీ సంఘ సమావేశాల్లో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శ్రీహరికోట జయ లక్ష్మమ్మ, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, పంచాయతీ రాజ్ శాఖ ఎస్ఈ అశోక్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ రంగ వర ప్రసాద్, డ్వామా పిడి వెంకటరావు, హౌసింగ్ పీడీ వెంకట దాసు, పశు సంవర్ధక శాఖ జెడి. మహేశ్వరుడు, మత్స్య శాఖ జెడి నాగేశ్వర రావు, జిల్లా ఉద్యాన శాఖాధికారి సుబ్బారెడ్డి, పరిశ్రమల కేంద్రం డిడి షఫీ అహ్మద్, సెట్నల్ సీఈఓ పుల్లయ్య, ఉపాధి కల్పన అధికారి సురేష్ సంబంధిత శాఖల అధికారులు, స్థాయీ సంఘాల్లో సభ్యులుగా వున్న జడ్‌పిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మండల విద్యాశాఖఅధికారికి సత్కారం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మండల పరిధిలోని అయ్యవారిపల్లి ఎంపీయుపీఎస్ పాఠశాల ఆధ్వర్యంలో వలేటివారి పాలెం మండలం మండల విద్యాశాఖ అధికారికి రవికుమార్ కు చిరుసత్కారం జరిగినది. ఈ సందర్భంగా విద్యార్థుల ను ఉద్దేసించి ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు బంగారు భవిష్యత్తు బాగుండాలంటే చిన్నతనం నుండి కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని అదే మీ భవిష్యత్తుకు తల్లిదండ్రుల ఆశలకు పుట్టిన ఊరుకు గౌరవం అని అన్నారు.అదేవిదంగా అయ్యవారిపల్లి సర్పంచ్ దేగ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ఎలాంటి సహాయ సహకారాలు అందించడానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మంచాల మాలకొండ రాయుడు, ఉప సర్పంచ్ మద్దూరి కొండలరావు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు ఎం శివకుమారి, ఉపాధ్యాయ సిబ్బంది టీ లక్ష్మీ ప్రసన్న, డి వెంకటేశ్వర్లు, ప్రసన్న రాణి మరియు అయ్యవారిపల్లి కాంప్లెక్స్ పరిధిలో గల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, సిఆర్పిలు, ఎంఆర్పి సిబ్బంది పాల్గొన్నారు.

రంజాన్ ప్రార్థనలకు మసీదులు ముస్తాబు

విశాలాంధ్ర- అనుమ సముద్రంపేట: ముస్లింలకు ఎంతో ప్రాముఖ్యత కలిగిన రంజాన్ నెల పూర్తయి నేడు పండుగ జరుపుకునేందుకు ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు మసీదులు ఈద్గాలు సిద్ధం చేసారు. గత నెల రోజులుగా ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు చేశారు. శుక్రవారం నెలపొడుపు కనిపించడంతో శనివారం పండుగ జరుపుకునేందుకు ముస్లిం పెద్దలు ప్రకటించారు. మండల కేంద్రములోని శ్రీ హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ వారి దర్గా ఆవరణలో ఉన్న పెద్ద మసీదును దర్గాను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఎండకు ఇబ్బందులు పడకుండా శ్యామ్యానాలు వేశారు. అదేవిధంగా మండలంలోని అనుమసముద్రం చిరమన హసనాపురం రాజవోలు తదితర గ్రామాల్లో మసీదులను అలంకరించారు.

పేదలకు భోజనం ప్యాకెట్లు అందజేత

విశాలాంధ్ర - కావలి: పట్టణంలోని కావేరిగుంట గిరిజన కాలనీలోని 25 మంది పేదలకు ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ అధ్వర్యంలో భోజనం ప్యాకెట్లను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ దామ మధుసూదన్ రావు మాట్లాడుతూ తాళ్లపాలెం సత్యం, ఏ.అనిల్ సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. అందులో బాగంగా మొదటి కార్యక్రమంగా 25 భోజనం ప్యాకెట్లను సంస్థకు అందజేశారన్నారు. ప్రతిరోజు ఒక్కరికి ఐనా అన్నం పెట్టాలి అనే నినాదంతో మొదలుపెట్టిన అన్నం పరబ్రహ్మ స్వరూపం కార్యక్రమంలో భాగంగా ప్రతి రోజూ సంస్థ ద్వారా పేదల ఆకలి తీరుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో34 వ వార్డు ఇంచార్జి పుల్ల శ్రీనివాసులు రెడ్డి దంపతులు, తాళ్లపాలెం సత్యం, అనిల్ మిత్రబృందం పాల్గొన్నారు.

వినాయక విగ్రహంకు కవచం బహుకరణ

విశాలాంధ్ర- మనుబోలు: స్థానిక మెయిన్ రోడ్డు ప్రక్కన ఉన్న వినాయక దేవాలయంకు స్థానిక గ్రామస్తులు పెనుగొండ సుధాకర్-శాంతి దంపతులు వినాయకుడుకు పంచలోహ కవచం శుక్రవారం బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాయి శర్మ సంప్రదాయ బద్దంగా నవగ్రహ పూజ, గణపతి హెూమం నిర్వహించారు. మూలవిరట్లు వినాయకుడుకు వేద మంత్రాలతో శాస్త్రోక్తంగా పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారికి బహుకరించిన పంచలోహ కవచం అమర్చి ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.

ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్, అన్ని విభాగాల ఉన్నతాధికారులతో కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పి.కోటేశ్వరరావు, వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నగర పాలక సంస్థలోని కమాండ్ కంట్రోల్ విభాగంలో శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. వేసవి కాలంలో మంచినీటి సరఫరా, జగనన్న శాశ్వత భూహక్కు పథకం - రీ సర్వే విధానం, జగనన్న నగర బాట - రోడ్ల రిపేర్లు, క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం, స్పందన వంటి అంశాలపై సూచనలు ఇచ్చారు. నగర పాలక సంస్థ కమాండ్ కంట్రోల్ విభాగంలో కమిషనర్ వికాస్ మర్మత్, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ సంజయ్, డీ.ఈ చంద్రయ్య, ఇతర విభాగాల ఉన్నత అధికారులు పాల్గొన్నారు. కౌన్సిల్ సమావేశ మందిరంలో అడ్మిన్, పురసేవా సమావేశం మందిరంలో వార్డు ప్లానింగ్, వి.ఆర్.ఓ వార్డు కార్యదర్శులు హాజరయ్యారు.

బిజెపిని సాగనంపుదాం: సిపిఎం నాయకులు పిలుపు

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: ప్రజా వ్యతిరేక నిరంకుశ పాలన, మతోన్మాద బిజెపీ నీ సాగనంపుదాం దేశాన్ని కాపాడుకుందాం అని సిపిఎం నగర కమిటీ సభ్యులు పి సూర్యనారాయణ పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలోని 11వ డివిజన్ సీపీఎం ప్రచార బేరి రెండో రోజు శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా సిపిఎం నగర కమిటీ సభ్యులు పి.సూర్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర విభజన హామీలు ,ప్రత్యేక హోదా ఏగవేసింది కేంద్ర బిజెపి ప్రభుత్వం అన్నారు..2014 ఏన్నికల సందర్భంగా స్వయాన ఇచ్చిన హామీలను అమలు జరపకుండా ఆంధ్రప్రదేశ్ ను అదోగతి పాలు చేసింది.బిజెపి ప్రభుత్వం అన్నారు. దానికి అంటకాగిన, నేడు మద్దతు ఇస్తున్న పార్టీలు పునరాలోచించు కోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు టి.నారాయణ, శివకుమారి, ఆవుల. పెంచలయ్య, పసుపులేటి. మల్లికార్జున, కర్తం.బాబు, జి.మురళి,కె. సుబ్బారావు,ఐ.శేషయ్య,కత్తి.చిన్న, కె.ఆనంద్, సాయి గణేష్ ప్రజా సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన అబ్దుల్ అజీజ్

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇంఛార్జి అబ్దుల్ అజీజ్ ముస్లిం సోదర సోదరీమణులకు, నెల్లూరు జిల్లా ప్రజలకు ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ రంజాన్ క్రమశిక్షణ,ధాతృత్వం, ధార్మిక చింతనల కలయిక అని అన్నారు. మత సామరస్యానికి, పరస్పర సదవగాహనకు ప్రతీకగా రంజాన్ నిలుస్తోందని తెలిపారు. అల్లాహ్ రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ, బీద, ధనిక అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఉన్నదానిలో ఎంతోకొంత దానధర్మాలు చేస్తూ సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారని పేర్కొన్నారు..

పరిపాలన వ్యవస్థలో పౌర సేవలు వెన్నుముకలాంటివి

విశాలాంధ్ర - కావలి: దేశంలో పరిపాలన వ్యవస్థలో పౌర సేవలు వెన్నుముక లాంటివని ప్రముఖ సామాజిక ఉద్యమ కార్యకర్త ఎం. మాలకొండారెడ్డి పేర్కొన్నారు. "జాతీయ పౌర సేవల దినోత్సవం" సందర్భంగా శుక్రవారం స్థానిక పాతూరు మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో భారత పౌర సేవలు (సివిల్ సర్వీసెస్) అనే అంశంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎం. మాలకొండ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు దేశానికి, ప్రజలకు ఎనలేని సేవలు అందజేస్తున్నారన్నారు. భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థల పరిపాలనా బాధ్యతలను అధికారులు చిత్తశుద్ధితో నిర్వహించాలని తెలిపారు. మనదేశంలో ఎస్.ఆర్ శంకరన్, వేణుగోపాల్ లాంటి ఐఏఎస్ అధికారులు ఆదర్శప్రాయులని పేర్కొన్నారు. నేటి విద్యార్థులు, యువకులు పరిపాలన వ్యవస్థలోకి ప్రవేశించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, అవినీతికి తావులేని స్వచ్ఛమైన పరిపాలన సేవలు అందించి భారతదేశాన్ని ప్రగతి బాటలో నడిపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మధుసూధన్ రావు, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు కృష్ణవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

వార్డు సభ్యుల పర్యవేక్షణలో పారిశుద్యం పనులు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మేజర్ పంచాయతీ లోని వార్డు సభ్యులు తమ వార్డులలో పంచాయతీ కార్మకులతో ప్రత్యక్ష పర్యవేక్షణలో పారిశుద్ధ్య పనులను నిర్వహిస్తున్నారు. అందు లో7వార్డు సభ్యురాలు విద్యావంతురాలు, ఎస్ సి,ఎస్ టి,బిసి, మైనారటి జిల్లా చెర్మన్ గా సేవ లందిస్తు,మరియు అదనపు బాధ్యతలుగా రాపూరు సచివా లయ కన్వీనర్‌గా ప్రజాసేవలో నిమగ్నమైన సయ్యద్ అరీఫా తమ వార్డులో వీధి లైట్లు, డ్రైనేజ్ సుబ్రతపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోని పంచా యతీ కార్యదర్శికి తెలియజేసి సమస్యలను తీరుస్తూ, వార్డు లోని నివాసస్తుల సమస్యలను అడిగి తెలు సు కొని సమస్యలను పరిష్కరిస్తున్నారు.

కోటంరెడ్డి సోదరులతో టీడీపీ నేతల భేటీ

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 27వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఉప్పు భాస్కర్ ఆధ్వర్యంలో పలువురు టిడిపి నేతలు వడ్డెర సంఘం నేతలు శుక్రవారం సాయంత్రం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి సోదరులకు పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉప్పు కృష్ణ, మచింతల నరసింహారావు, శేఖర్ ఆచరి, వలేపు రాఘవులు, పరిటాల సాయిరామ్, లాలపేట సుధాకర్, వల్లెపు రత్నం, గుంజి సుధాకర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ జెన్కోలో కార్మికుడు మృతి:సోమిరెడ్డి పరామర్శ

విశాలాంధ్ర-ముత్తుకూరు: ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులో గుండెపోటుతో కార్మికుడు మృతి చెందిన సంఘటన గురువారం అర్ధరాత్రి జరిగింది. బంధువుల కథనం మేరకు నేలటూరు దళిత వాడకు చెందిన దారా హరిబాబు ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులో విధులు నిర్వహిస్తున్నాడు. గురువారం రాత్రి డ్యూటీకి వెళ్ళగా అర్ధరాత్రి చాతిలో నొప్పి రావడంతో ఒక్కసారిగా అక్కడే కుప్ప కూలిపోయాడని, జెన్కో అధికారులు అతని నెల్లూరులోని ప్రైవేట్ హాస్పిటల్‌కి తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయాడని తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడు నేలటూరు పంచాయతీ ఆరవ వార్డు మెంబర్ కూడా అని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి చెందిన వార్డు మెంబర్ అని తెలిపారు. మృతదేహాన్ని జెన్కో ఓ అండ్ ఎం ఎస్ సి. ప్రభాకర్, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, మల్లికార్జున యాదవ్, నక్క మోహన్ రావు, పెదకాల మోహన్ రావు, అక్కయ్య గారి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయులు హాజరు

విశాలాంధ్ర-ముత్తుకూరు: నాడు నేడు పనుల సమీక్షపై మండల పరిషత్ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి మధుసూదన్ నిర్వహించిన సమావేశానికి ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి హాజరైన సంఘటన శుక్రవారం జరిగింది. నాడు నేడు పనులను ఎంత మేరకు ఆయా పాఠశాలలో జరుగుతున్నాయి, ప్రతిరోజు జరిగే పనుల వివరాలు, జరగకపోతే ఏ కారణం చేత జరగలేదు అన్న అంశాలపై ఉపాధ్యాయులతో చర్చించేందుకై ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులతో ఎంఈఓ మధుసూదన్ సమావేశం నిర్వహించారు. అయితే ప్రతి రిపోర్టును సక్రమంగా ప్రతిరోజు అందించాలని ఆయన వారిని కోరారు అయితే ప్రధానోపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రభుత్వ ఉద్యోగులు చేస్తున్న ఆందోళనలో భాగంగా నల్ల బ్యాడ్జీలు ధరించి సమావేశానికి రావాల్సి వచ్చిందని ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షులు చెంచురామయ్య తెలిపారు.

రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మేయర్

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: ఉపవాస దీక్షలు పూర్తి చేసుకుని రంజాన్ పండుగను జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీ మణులకు, నగర ప్రజలందరికీ నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం ప్రజలందరూ ఈ పవిత్ర రంజాన్ పండుగను వారి కుటుంబాలతో ఉల్లాసంగా, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, అల్లా ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లోని రాపూరు గ్రామ దేవత రా పూరమ్మ కు కుంభాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది తదుపరి ఈనెల 7నుండి 9 వరకు రాపూరమ్మ జాతర అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. రాపూరమ్మకు ప్రీతి ప్రదమైన శుక్రవారం ఉభ యదాతలచే ప్రత్యేక అభిషేకాలు, పూజలు,సాయంత్రం ఉభ య కార్యక్రమాలు నిర్వహిస్తారు. జాతర అయిన తరువాత మొదటి శుక్రవారం 14 వతేది కలిమిలి వాసుదేవరావు (హెల్త్ డిపార్ట్ మెంట్)అంగరంగ వైభవంగా ఇంటి వద్దనుండి మేళతాళాలతో,బాజా భజంత్రిలో యువత కోలాహలంతో రాపూరమ్మకు ఉభయ కార్యక్రమం నిర్వహించారు.రెండవ శుక్రవారం 21 వతేది ఉభయదా తలు రాపూరు లోని సాయిబా బా మందిర ప్రధాన పూజారీ పుట్టం రాజు శివకుమార్ స్వా మి కుటుంబ సభ్యులు అంగరం గ వైభవంగానిర్వహించారు.

పొదలకూరులో ఖాళీ అవుతున్న టిడిపి

విశాలాంధ్ర -నెల్లూరు బ్యూరో: పొదల కూరు మండలం పులికొల్లు వెంకటాపురం గ్రామాలకు చెందిన తెలుగుదేశం ప్రధాన నాయకులు కొరపాటి రంగయ్య నాయుడు, కొమ్మి శ్రీనివాసులు నాయుడు, గుంజి వెంకటేశ్వర్లు తెలుగుదేశం పార్టీని వీడి, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి గారి సమక్షంలో వైసిపిలోకి చేరి పార్టీ బలోపేతానికి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.

రంజాన్‌కు సిద్ధమైన ఈద్గా

విశాలాంధ్ర-రాపూరు:రంజాన్ మాసం చివరి రోజైన శనివారం రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా (ప్రార్ధన మందిరం) భక్తు లకు అన్ని సౌకర్యాలతో సిద్ధం చేయడం మైనదని ఈద్గా కమి టీ చెర్మన్ పఠాన్ బాబు తెలియ జెసారు.ఈ సందర్భంగా పఠాన్ మాట్లాడుతూ.రంజాన్ మాసం అంత కఠో రమైన ఉపవాసాలు ఉదయం తెల్లవారు జాము నుం డి రాత్రి 7 గంటల వరకు ఎటు వంటి ఆహార పదార్థాలు, నీరు కూడా తీసుకోకుండా,(నోటిలో వచ్చే) లాలాజలం కూడా మింగ కుండా ఉపవాసు లు చెసి శని వార రంజాన్ పండుగకు ఉద యం మండలంలోని ముస్లిం పెద్ద,చిన్న అందరూ పెద్ద మసీ దు నుండి మత పెద్దలు పవిత్ర మైన ప్రార్ధనలతో అగర్త కోట లోని ఈద్గా (ముస్లింలప్రార్ధనా మందిరం)కుచెరుకోని నమాజ్(అల్లాప్రార్ధనలు)చెసి ఉపవాసాలు ముగిస్తారని ఈద్గా చెర్మన్ పఠాన్ బాబు తెలియజేసారు.

ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: ముస్లిం సోదరసోదరిమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అత్యంత పవిత్రమైన రంజాన్ పండగనుకుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని, మీ అందరికి అల్లాహ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.